సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 11 ఏప్రిల్ 2024 | పేజీలు 10


## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పెద్దిరెడ్డి



సోమల,మేజర్ న్యూస్:రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా, రాజంపేట పార్లమెంటు పరిధిలోని ముస్లిం అందరు ఐకమత్యంతో , కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ పండుగను జరుపుకోవాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిలు ఆకాంక్షించారు. బుధవారం వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పం డుగను భక్తిశ్రద్ధలతో,కఠోర ఉపవాస దీక్షలతో ముస్లింలు పండుగను జరుపుకోవడం అభినందనీయ మన్నారు.

## ఇఫ్తార్ విందులో గురజాల జగన్ మోహన్

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.చిత్తూరు నగరం లోని స్థానిక నాలుగో డివిజన్ పరిధిలో కట్టమంచి నందు గల మసీదులో చిత్తూరు అసెంబ్లీ మైనారిటీ విభాగం అధ్య క్షుడు జాఫర్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశా రు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఉమ్మడి పార్టీల ఎమ్మె ల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొర బాబు హాజరయ్యారు. మసీదులో దువా ప్రార్థనలు చేసి, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



# టీడీపీకి బీసీలు వెన్నెముకలాంటి వాళ్లు



మాట్లాడుతున్న సుధా రెడ్డి

తిరుపతి రూరల్/పాకాల మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో బీసీలకు ఆదరణ కార్యక్రమంతో బీసీలకూ టీడీపీ ప్రభు త్వం అనేక పనిముట్లను అందించిందని టీడీపీ ప్రభుత్వా నికి బీసీలు వెన్నెముకలాంటి వాళ్ళని చం ద్రగిరి నియో జకవర్గం టీడీపీ మహిళా నాయకురాలు సుధారెడ్డి అ న్నారు. ఈ సందర్భంగా పాకాల మండలం కావలి వారి

**చంద్రగిరి కోటలో ఈసారి టీడీపీ జెండా ఎగరేద్దాం..**

పల్లెలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ మె మాట్లాడారు. టీడీపీకి బీసీలు వెనుముక లాంటి వారన్నారు.రాబోయే ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ డిక్లేషన్ ప్రకారం వాళ్ళకి అ న్నీ పథకాలు అందుతాయన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రె డ్డి ఎర్రచందనం, భూములు కబ్జా, కబ్జాలు వం టి, తెర వెనుక కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. బీసీ లకు వైఎస్ఆర్ పార్టీ ఏమి చేయలేదని ఆరోపి ంచారు.ఎన్టీఆర్ హయంలో బీసీలకు స్థానం కల్పించారని తెలిపారు. అనంతరం జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనకు ప్రోటోకాల్ పాటించలేదని, పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాననిఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్ టీడీపీనాయకులు సావిత్రి నాయుడు మాట్లాడుతూ పులి వర్తి నాని గెలుపుకు కృషి చేయాలని కోరారు.

### ప్రజా ఆశీర్వాద పాదయాత్ర ద్వారా

# మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి

### శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్...2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ 1వ వార్డులో అడుగుపెట్టిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రేన్ ద్వారా ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఘనస్వాగతం తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఎన్నికల్లో మా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించిన జగనన్నకు ఓటు వేసి మిమ్మల్ని ఆశీర్వదిస్తామని భరోసానిచ్చారు. దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మెన్ మిద్దెల హరి, గుమ్మడి బాలకృష్ణయ్య,జనార్ధన్ రావు జై పవర్, బత్తి హేమభూషణ్ రెడ్డి,

2లో..

### ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం

# పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలి



ఈవీఎం రూములను పరిశీలిస్తున్న కలెక్టర్ షన్మోహన్

**జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్**

చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్

ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ ను ఈవీఎంల ర్యాండమైజేషన్ నిమిత్తం చేపట్టవలసిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మణికంఠ,రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట బందోబస్తు నిత్యం కొనసాగాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 12వ తేదీ నుంచి చేపట్టే ఈవీఎంల ర్యాండమైజేషన్

మిగతా 2 లో

**తెలుగుదేశం పార్టీ కి బిజెపి మద్దతు ఉన్నట్లు లేనట్లా?**

మిగతా 3 లో

**పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల విషయంలో రాజీ వద్దు**

మిగతా 4 లో






# బిజెపిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది

### 150 సీట్లతో బిజెపి పతనం ఖాయం ...కేంద్రంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు

### మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ వెల్లడి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చింతామోహన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందని, రానున్న ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి వినాశ కాలం దాపరించి పతనావస్థకు చేరుతుందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. 2024లో జరగనున్న ఎన్నికలలో 150 సీట్లతో బిజెపి పతనం ఖాయమని వెల్లడించారు.బుధవారం ప్రెస్‌క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని విధంగా ప్రజాభిమానాన్ని కూడగట్టి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందన్నారు. గత వారం రోజులుగా ఉత్తర భారత దేశంలో ఆరు

మిగతా 3 లో

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వైయస్సార్ పార్టీలోకి చేరిక



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్** :శ్రీకాళహస్తి పట్టణం 1వవార్డు వియ్యంపల్లి టిడిపి నాయకులు వి గంగయ్య, టి మునయ్య, చిరంజీవి బుధవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా 1వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి వైకాపా కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ వైయస్సార్ పార్టీలో చేరుతున్న టిడిపి కార్యకర్తలు

### గురజాల జగన్ మోహన్‌ను గెలిపించండి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్** 2024వ సంవత్సరం.మే 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓట్లను ముద్రించి అఖండ మెజారిటీతో గెలిపించాలని చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం చిత్తూరు నగరంలోని 39 వ డివిజన్లోని పెద్ద హరిజనవాడ, ఎం ఎం కొవిల్ స్ట్రీట్, గోకుల్ స్ట్రీట్, శేషాపీరాన్ వీది, అమ్మన్ కోయిల్ స్ట్రీట్ లలో డివిజన్ ఇంచార్జి, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు రాణి అధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి విచ్చేసిన గురజాల ప్రతిమకు శాలువాలతో సత్కరించి, పూల మాలలు వేసి మంగళ హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ 6 పదకాలపై మహిళలకు వివరించారు. రాష్ట్రం బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. నగర పార్టీ తెలుగు మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, మహిళా నేతలు వైవీ రాజేశ్వరి, లలిత, నాగలక్ష్మి, వంశీ ప్రియ, దుర్గ, లీల తదితరులు పాల్గొన్నారు.

## నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించిన "పులివర్తి నాని"



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్**:రామచంద్రాపురంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని బుధవారం చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ మండలం నుంచే మెజార్టీ ప్రారంభంకావాలని పార్టీ శ్రేణులకు పులివర్తి నాని పిలుపునిచ్చారు. రామచంద్రాపురంలో మండలంలో తెలుగుదేశంపార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని వారందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి ఈ సారి మండలంలో మెజారిటీ అత్యధికంగా వచ్చేలా కృషిచేద్దామన్నారు. స్థానికంగా ప్రజలు వైసీపీ నాయకుల తీరుతో విసిగిపోయారని, ఇప్పటికే చాలామంది టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈరోజు రామచంద్రాపురం మండలం, గంగిరెడ్డిపల్లి పంచాయతీ, పద్మవల్లి పురానికి చెందిన 10 కుటుంబాలు మాజీ జనరల్ సెక్రెటరీ జి, జీవరత్నం ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారిలో కిరణ్, సుబ్బయ్య, జానకిరామ్, వెంకట్రామయ్య, వెంకటసుబ్బయ్య, మునిరత్నం, నాగభూషణం, రఘు తదితరులు పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరారు. పులివర్తి నాని పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి విధి, విధానాలు నచ్చక పార్టీకి దూరంగా ఉన్న వారందరిని ప్రోత్సహించి టీడీపీలోకి ఆహ్వానం పలకాలని కొత్తగా పార్టీలో చేరిన వారికి తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు ,జనార్దన్ చౌదరి, ఉమాపతి నాయుడు, రావిళ్ళ గిరిబాబు, నరసింహారెడ్డి, రామిరెడ్డి, జెడి జగన్, సోమశేఖర్ శెట్టి, లెక్కల సురేంద్ర నాయుడు, నడవలూరు టిడిపి నాయకులు కమలాకర్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ నాయకులు చిరంజీవి హరి రవి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థుల కోసం ప్రచారం.

**వాకాడు మేజర్ న్యూస్...**వాకాడు మండల పరిధిలోని గంగన్నపాలెం గ్రామంలో బుధవారం టిడిపి కూటమి అభ్యర్థులు గూడూరు టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్, తిరుపతి యం పి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు తరపున బిజెపి సీనియర్ నాయకుడు, గూడూరు బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. తిరుపతి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు, గూడూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ లను గెలిపించాల్సిందిగా వారు ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రమీల, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



### ప్రచారంలో దూసుకుపోతున్న ఎంపీ. అభ్యర్థి రెడ్డప్ప ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్

**బంగారుపాలెం మేజర్ న్యూస్...** బంగారు పాలెం మండల కేంద్రంలో కోదలమడుగు ,బండ్ల దొడ్డి సామి సేను మిట్టలో చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డ ప్ప పూతలపట్టు శాసనసభ అభ్యర్థి డాక్టర్ సునీల్ కు మార్. జగనన్న సంక్షేమ పథకాలు నవరత్నాలు భాగంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఆదాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు రాబోయే రోజుల్లో పెన్షన్ కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం రాగానే పెంచే ఆలోచనలు ఉన్నారని జగన్మోహన్ రెడ్డి చెప్పిన విషయం అందరికీ తెలిసిన విషయమేమని సునీల్ కుమార్ తెలిపారు ే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్ అంబేద్కర్ అనే నినాదాలు చేసే కార్యక్రమాన్ని డాక్టర్ సునీల్ కుమార్ ఎంపీ రెడ్డప్ప ప్రారంభించారు ప్రచారం చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలిమండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి , రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా , ఎంపీపీ అమరావతి చిత్తూరు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి మండల సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజుసి నాయకులు పాల్గొన్నారు

## ఎన్నికల నియమావళి అమలుపై నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

### బిఎల్వోల సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:**ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు స్పష్టం చేశారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సహాయక ఎన్నికల అధికారి, తహసిల్దార్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్,రికార్డులు నిర్వహణ తదితర అంశాలపై బిఎ ల్వోలు,పంచాయతీ సెక్రటరీలతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నియోజవర్గ రిటర్నింగ్ అధికారి నరసింహులు మాట్లాడుతూ రాబోవు 48 గంటల లోపు వారివారి పరిధిలో బ్యానర్స్,పోస్టర్స్,దిమ్మెలకు పార్టీ రంగులు ఉన్నట్లయితే వాటిని వెంటనే తొలగించాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ధ్రువీకరణ పత్రాలను బిఎల్ఓలు ఇవ్వాల్సి ఉందన్నారు.అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ఓటర్ల సంఖ్య,పురుషులు,మహిళలు,హిజ్రాలు వంటి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాల్సిన బాధ్యత బిఎల్వో లులపై ఉందన్నారు.అలాగే ఎక్కడైనా ఎన్నికలను బహిష్కరిస్తున్నట్టు సమాచారం అందితే వెంటనే ఎన్నికల అధికారులకు తెలియజేయాలన్నారు.శాంతి భద్రతల సమస్య కూడా ఉత్పన్నం అయ్యే సూచనలు ఉంటే సమాచారం అందించాలన్నారు.ప్రతి బిఎల్ఓ ఏడు రకాల రిజిస్టర్లను నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.18 సంవత్సరాల నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుంటే వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఒకవేళ ఫామ్ 6కు సంబంధించిన దరఖాస్తును తిరస్కరిస్తే వాటికి స్పష్టమైన కారణాలను రాయాల్సి ఉందన్నారు. ఓటు హక్కు కోసం ఇబ్బడి ముబ్బడిగా దరఖాస్తు అందితే వాటిని నిశితంగా పరిశీలించిన తర్వాతే ఆమోదించాలన్నారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి సంబంధిత బిఎల్వోలు,పంచాయతీ సెక్రటరీలు బాధ్యతగా పనిచేయాలన్నారు.సత్యవేడు సహాయక ఎన్నికల అధికారి,తహసిల్దారు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ర్యాంపు,విద్యుత్ సౌకర్యం,మరుగుదొడ్ల వసతి,తాగు నీరు,ఫర్నిచర్స్ వంటి సౌకర్యాలు ఉందో లేదో బిఎల్ లు వారివారి పరిధిలో పరిశీలించాలన్నారు.అలాగే పోలింగ్ కేంద్రం భవనం కండిషన్ కూడా చూడాలన్నారు.అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ వికలాంగు లు, నిస్సహాయ స్థితిలో మంచాన పడ్డ ఓటర్లను గుర్తించాల్సి ఉందన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న ఓటర్లకు ఇంటి వద్దనే ఓటింగ్ సదుపాయం ఉంటుందన్నారు. బిఎల్వోలు నిర్వహించాల్సిన ఏడు రకాల రిజిస్టర్లకు సంబంధించి అనగ్జరి వన్లో మొత్తం ఓటర్లు,రెండులో కొత్త ఓటర్ల నమోదు, మరణాలు,మూడులో వికలాంగులు, నాలుగులో 18,19 వయస్సు నిండిన ఓటర్లు,5లో మరణించిన ఓటర్లు,బదిలీ,ఆరులో గృహ వసతులేని అనాధ ఓటర్లు,ఏడులో 70,80 సంవత్సరాలు నిండిన వృద్ధ ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని ఆయన వివరించారు. అలాగే పోలీసుల సమాచారంతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాల్సి ఉందన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి, సహాయక ఎన్నికల వ్యయ పరిశీలకులు విశ్వనాథ రాయలు, కుమారస్వామి, సత్యవేడు పంచాయతీరాజ్ విస్తరణ అధికారి మునిరవికుమార్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, వీఆర్వో ఇళయరాజ పలువురు పంచాయతీ సెక్రటరీలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## బిజెపిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది

రాష్ట్రాలలో పరిశీలించనన్నారు. తమకు అనుకూలంగా లేని వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ జైల్లో పెడుతున్నారని, బిజెపికి వ్యతిరేకంగా పోరాడడంతో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను జైలు పాలు చేశారని చెప్పారు.కాంగ్రెస్ సహాయంలో తిరుపతి పరిసర ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన రహదారులు, కేంద్ర విద్యాసంస్థలను ఇచ్చి దేశ ఆర్థిక స్తోమతను పెంచిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అన్నారు. తిరుపతి రాజధానిగా తాను వ్యక్తిత్వ నిర్ణయాన్ని తీసుకున్నానని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయానికి రాజధాని విషయంలో కట్టుబడి ఉంటానని చింతామోహన్ స్పష్టం చేశారు. ఈసారి జరిగే ఎన్నికలు బిజెపి ది ప్రో రిచ్ పాలసీకి, కాంగ్రెస్ ది ప్రో పూర్ పాలసీకి అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో విద్యావంతులను తయారు చేయాలనే లక్ష్యంతో స్కాలర్ షిప్లను ప్రవేశపెట్టిందని, తర్వాత వచ్చిన ప్రభుత్వాలు స్కాలర్షిప్లను పక్కన పెట్టడం దుర్మార్గమన్నారు. కొన్ని ప్రాంతాల పర్యటన తరువాత రాష్ట్ర రాజకీయాలపై స్పందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాంతి యాదవ్, తేజవతి, జావేద్, శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి పాల్గొన్నారు.

## ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలి

. కోసం ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలన్నారు.ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ కోసం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్లమెంటు మరియు అసెంబ్లీ నియోజక వర్గాలకు విడివిడిగా ఈవీఎంల ర్యాండమైజేషన్ చేసేందుకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.పుల్లయ్య, రాజ కీయ పార్టీల ప్రతినిధులు బిజెపి అట్లూరి శ్రీనివాసులు, కాంగ్రెస్ పం దేశి, సిపిఎం గంగ రాజు, సయ్యద్, వైఎస్ఆర్ సిపీ ఉదయ్, ప్రతాప్, టిడిపి రాజన్, సురేంద్ర కుమార్, కోదండ యాదవ్, రాజేష్ తదితరు లు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద పాదయాత్ర ద్వారా మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి

వాసుదేవ నాయుడు, లోకేష్ యాదవ్,పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి,పసల సుమతి,పసల రామచంద్రయ్య,పసల రమణయ్య,పసల కుమార్,పసల సురేష్,పసల కృష్ణయ్య, పసల రవి, సాయి, వినోద్, ఈశ్వరయ్య, కాగితాల వెంకటాచలం, నక్క రమణ,కామి మనోహర్,కామి వెంకటేశ్వర్లు,రాజేంద్ర, నరేంద్ర, యుగంధర్ రెడ్డి, అప్పిని సుధాకర్ ,జగదీశ్వరయ్య, చల్లా జయారామయ్య, ఎల్ఐసి చంద్ర,పులి రామచంద్ర,చేతరాసి పంతులు,డాక్టర్ శంకర్, దావలగిరి,రమేష్ ,ఉమ, ప్రభాకర్,బాబు, వెంకటేష్, రామచంద్ర, ప్రసాద్,భారతి,రాము, శివ, రాజ, శేఖర్,బాబీ,పూల కృష్ణా మూర్తి,బుల్లెట్ జయ శ్యామ్, సురేష్,శరవణ,రాజేష్, కొట్టే నరేష్,దాము, వెంకటేష్,విశ్వసాయి వెంకటేశ్వర్లు, పీజే చంద్రయ్య శెట్టి,బాల స్వామి,చల్ల చెన్నయ్య, చల్లా సుధా, నున్నా సుధ ఎస్ గురునాథం, సోము,శేషు, చల్లా వెంకటేశ్వర్లు,చిట్టివేలు జయ గోపాల్, కొల్లూరు హరి నాయుడు,మాధవయ్య, ముపెట్టి సుబ్రమణ్యం రెడ్డి, కంద్రిగ భాస్కర్, మున స్వామి,తిరుకల మల్లికార్జున గౌడ్, ఆశ కిరణ్, ప్రమిలమ్మ, సాగిరాభి ,షర్మిల ఠాగూర్, ధనలక్ష్మమ్మ,రమప్రభ ,లక్ష్మి సునీత,జయశ్రీ, సువర్ణం రవి గౌడ్, అట్ల ంమేష్, మురళి యాదవ్, సుందర్ రామిరెడ్డి, శివ,అమర్, కంట ఉదయ్ కుమార్,శివ కుమార్ యాదవ్, పుట్ట హరినాథ్, గరికపాటి చంద్ర, పటాన్ ఫరీద్, గోరా ,అమన్, లక్కమనేని కృష్ణ, చందర్ రాజు, సుబ్బరాయులు, భాస్కర్ ముదిరాజ్,నంద ,మురళి, మునిరెడ్డి, శ్రీవారి సురేష్, లక్ష్మీపతి, వెంకటేష్ బాబు,అల్తాఫ్, అస్లాం, ఆరిఫ్,చంద్రాయ నాయుడు, ఈశ్వర్ రెడ్డి, నరసింహులు, కంచి గురవయ్య, సుబ్రమణ్యం రెడ్డి, చింత రాజేంద్ర ,ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నదానం



**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** మాదిగ మహాజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కేఎస్ మునిరత్నం 70వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కరాటపు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో స్థానిక డిఆర్ మహల్ పురాతన జాంబవ మఠం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటపు సుధాకర్ బాబు మీడియాతో మాట్లాడారు. ప్రతి ఏటా ఆయన జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నామని అంతేకాకుండా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శ్రేయోభిలాషులు అబి, మానులు కాకులూరు కృష్ణయ్య లక్ష్మయ్య ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిట రింగ్ మెంబర్ తిరుపతి డివిజన్ కరాటపు శంకర్ గోపి సుబ్బయ్య వేణు నాగరాజు సుందరం బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కి బిజెపి మద్దతు ఉన్నట్ల లేనట్లా?



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

## ఉమ్మడి పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ ప్రచారానికి దూరంగా బిజెపి క్యాడర్

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :–**దొరవారిసత్రం మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఉన్నారా? ఉండి లేనట్లుగా వ్యవహరిస్తున్నారా! ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు ఎందుకు పాల్గొనడం లేదని విమర్శలు విరివిగా ఉన్నాయి. వైసిపి, ఉమ్మడి పార్టీల అభ్యర్థి పోటా పోటీగా ప్రచారాలు సాగిస్తుంటే, బిజెపి జనసేన, పార్టీల పొత్తుతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని విజయశ్రీ దొరవారిసత్రం మండలంలో విస్తృతంగా ప్రచారం సాగిస్తోంది. ఈ కార్యక్రమంలో అభ్యర్థిని విజయం కోసం జనసేన పార్టీ నాయకులు పాల్గొం టున్నారు కానీ! భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ వెంకట రమణయ్య, రాష్ట్ర క్యాడర్ లో ఉన్న ఈశ్వరయ్య తో పాటు మండల కమిటీ నాయకులు అన్న వారి ఆచూకీ నెలవల విజయశ్రీ ప్రచారంలో ఏనాడు పాల్గొన్న సందర్భాలు కనిపించడం లేదు. వీరికి పదవులు వ్యామోహమే కానీ పార్టీ అభివృద్ధి, పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలుపు కోసం ఎందుకు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని విమర్శలు ఉన్నాయి. అదేవిధంగా తిరుపతి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా వెలగపల్లి వరప్రసాద్ పోటీలో ఉన్నారు. వీరి గెలుపు కోసమైనా వారు పాల్గొనే కార్యక్రమాల్లో బిజెపి నాయకులు పాల్గొంటారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. జిల్లా అధ్యక్షులు ఆయా మండలాల నాయకత్వానికి సూచనలు చేస్తున్నారా? ప్రచారంలో పాల్గొనమని ఆదేశాలు ఇస్తున్నారా! అన్న కోణంలో ఆలోచిస్తే పొత్తులు మాత్రమావి గెలుపు యుద్ధం ఆ పార్టీ అభ్యర్థులదే అన్న రీతిలో సూళ్లూరుపేట నియోజకవర్గం బిజెపి కేడర్ ఉన్నట్లుగా ఉంది. ఏది ఏమైనా నెలవల విజయశ్రీ గెలుపు కోసం ఉమ్మడి మూడు పార్టీలునాయకులు,కార్యకర్తలు కృషి ఎంతో అవసరమని తెలుగుదేశం నాయకుల అభిప్రాయంగా ఉంది. మంగళవారం దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాకు, పోలిరెడ్డిపాలెం, కల్లూరు, మూడు పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొని ప్రచారం చేశారు తప్ప, బిజెపి పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని ఈ ప్రచారాలలో కనబడలేదు కనీసం బిజెపి జండా కూడా కనబడలేదు. బిజెపి నాయకులను కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అందరూ కలిసి ప్రచారం జరిపితే బాగుంటుందని ప్రచారంలో పాల్గొంటున్న కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

## గర్భిణీ స్త్రీలు వేసవిలో ద్రవ పదార్థాలు తరచూ తీసుకోవాలి - డాక్టర్ చంద్రకళ



పరీక్షలు చేస్తున్న డా. చంద్రకళ

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :–**వేసవి తీవ్రతకు గురికాకుండా ప్రతి గర్భవతి తరచూ ద్రవాపదార్థాలు తీసుకోవాలని డాక్టర్ చంద్రకళ గర్భిణీ స్త్రీలకు సూచించారు. బుధవారం దొరవారిసత్రం పి. హెచ్. సి లో పి ఎం ఎస్ఎంఎస్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులను పరీక్షించారు. వారిలో ఉన్న హిమోగ్లోబిన్ శాతం, బ్లడ్ ప్రెషర్, షుగర్, హెచ్ బి ఎస్ ఏజ్ వంటి పరీక్షలు నిర్వహించిపలు సూచనలు చేశారు. గత మాసం కు, ఈ నెలలో చేసిన హెచ్ బి పరీక్షలకు వ్యత్యాసం ఉండడంతో సరియైన పద్ధతిలో ఐరన్ మాత్రలు వేసుకుంటూ, రక్త వృద్ధికి దోహదపడే ఆకుకూరలు అత్యధికంగా తీసుకోవాలని తెలియజేశారు. వేసవి కావడంతో శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఆరోగ్యానికి అవసరమైనద్రవ పదార్థాలు,మజ్జిగ,కొబ్బరి నీళ్లు, ఓ ఆర్ ఎస్, షుగర్ లేని పండ్ల రసాలు తరచూ సేవిస్తుండాలని, నడక వ్యాయామం కూడా ఉండాలని గర్భిణీ స్త్రీలకు సూచనలు ఇచ్చారు. ప్రతి మాసంలో ఆరోగ్య స్థితి, బిడ్డ పెరుగుదల, కదలికలను పరీక్షించుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సంపూర్ణమ్మ, పి హెచ్ ఎన్ పద్మావతి, హెచ్విమైధిలి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



తెలుగుదేశానికి ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్న్యూస్:**చంద్రబాబు తోనే రాష్ట్ర అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ అన్నారు. కార్వేటి నగర్ మండలం కోటార్వేడు పంచాయతీలో బాబు బ్యూటీ భవిష్యత్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేని రాష్ట్రం, చంద్రబాబు అధికారులకు వచ్చిన వెంటనే నిరుద్యోగ సమస్య తీరుస్తారు, మెగా డీఎస్సీ ఏర్పాటు చేసి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారు, మహిళలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సు ద్వారా ఉచిత ప్రయాణం, సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ వేశారు, రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఓట్లేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజ కవర్గ అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్ ,చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు లక్ష ఓట్లు మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**తెలుగు రైతు విభాగ కార్యనిర్వహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి**



**కోట, మేజర్న్యూస్:**ప్రతి ఒక్కరూ ఎదుటివారిపై ప్రేమ, దయ,కరుణ కలిగి ఉండాలని తెలుగు దేశం పార్టీ తెలుగు రైతు విభాగ కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కోట మండలం నెల్లూరుపల్లి కొ త్తపాలెంలోని తన నివాసంలో మోహన్ రెడ్డి మాట్లా డుతూ ముస్లింలు రంజాన్ పండుగను ఆనందోత్సా హాలతో నిర్వహించుకోవాలని ఆకాక్షించారు.ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సమా జంలోప్రతి ముస్లిం దాన గుణం అలవర్చుకో వాల ని.అల్లా చెప్పిన విధంగా తోటి వారిపై దయ, జాలి చూపిస్తూ తోచిన సహాయ సహకారాలు అందజేయడం ఆదర్శప్రాయం అన్నారు. ఈ మంచి గుణం అందరిలో ఉంటే సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం వెల్లువి రు స్తుందన్నారు. అల్లా దివ్య ఆశీస్సులు మానవాళి అందరి పైన ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## విద్యార్థి విభాగం నాయకుడు వైసీపీలో చేరిక



పార్టీలోకి అహ్వానిస్తున్న దృశ్యం

**పలమనేరు, మేజర్ న్యూస్..**పలమనేరు మున్సిపాలిటీకి చెందిన మహేష్(వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం) కొన్ని అనివార్య కారణాల దృష్ట్యా నిన్నటిరోజు తేదేపా కండువా కప్పుకొని అక్కడ ఇమడలేమని,ఉండలేమని తెలుసుకొని బుధవారం ఉదయం పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ నివాసంలో నాచేత కండువా కప్పుకొని పార్టీలోకి రావడం జరిగింది. అలాగే గోనుమాకులపల్లి పంచాయతీ తేదేపా జనసేన పార్టీలకు చెందిన గోవిందప్ప,మోహన్ బాబు,విజయ్, తిప్పాచారి, నాగ,యోగేష్, సుబ్బు,అభిలాస్, అజయ్,మోహన్ గార్లు జగన్మోహన్ రెడ్డి గారి సంక్షేమ పరిపాలన చూసి అభివృద్ధిని మెచ్చి స్థానికంగా నాకు మద్దతునివ్వడానికి నా చేత కండువా కప్పుకొని వైఎస్సార్ సీపీ లోకి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాద, హేమంత్ యాదవ్, పార్థ, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్‌కు ముస్తాబైన మసీదు



కార్వేటినగరం, మేజర్న్యూస్:కార్వేటినగరం మండల కేంద్రంలో ఉన్న మసీదులో రంజాన్ పురస్కరించుకుని మసీద్ చుట్టూ విద్యుత్ ఏర్పాటు చేసినట్లు మసీదు కమిటీ అధ్యక్షులు హమీద్ ఖాన్ తెలిపారు. గత 30 రోజులుగా ఉపవాస దీక్ష నెలవంక దర్శనంతో రంజాన్ గురువారం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఈదువారిపల్లి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లాధికారి

**కార్వేటినగరం, మేజర్న్యూస్:**కార్వేటినగరం మండలం గోపి శెట్టిపల్లి పంచాయతీలో ఉన్న ఈదువారిపల్లి గ్రామంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇంచార్జ్ వైద్యాధికారి డాక్టర్ రవి రాజు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రికార్డ్ పరిశీలించి, చిన్నపిల్లలకు వేస్తున్న వ్యాధి నిరోధకస్తీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వడదెబ్బ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరికైనా జబ్బు చేస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాలలో గాని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో కూడా చికిత్స చేసుకోవచ్చున్నారు. సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లాధికారి

## బొజ్జారెడ్డి మృత దేహానికి నివాళులర్పించిన పలువురు నేతలు

**రామచంద్రపురం, మేజర్న్యూస్:**తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం, రేఖల చేను గ్రామానికి చెందిన రిటైర్డ్ టీటీడీ అటవీశాఖ ఉద్యోగి బోడి రెడ్డి బొజ్జా రెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. బుధవారం అంత్యక్రియలు ఆయన స్వగ్రామం రేఖల చేను గ్రామంలో జరిగాయి, విషయం తెలుసుకున్న సిపిఎం నేత కందారపు మురళి, టిటిడి ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు నాగార్జున్, టిటిడి ఎం ప్లాయిస్ అసోసియేషన్ లీడర్ గుణశేఖర్, టిటిడి పెన్షన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మునిరాజ తదితరులు బొజ్జా రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొజ్జా రెడ్డి టీటీడీలో పనిచేసినన్ని రోజులు ఎంతో నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనేకమంది టీటీడీ ఉద్యోగులు, పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న పలువురు నేతలు

## ఘనంగా కూటమి ఆత్మీయ సమావేశం



అత్మీయ సమావేశంలో పాల్గొన్న టీడీపీ నేతలు

**వరదయ్యపాలెం, మేజర్న్యూస్:**తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం లో టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి ఆత్మీయ సమావేశంను ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి తిరుపతి ఎంపీ కూటమి అభ్యర్థి వి వరప్రసాద్ రావు,సత్యవేడు శాసన సభ కూటమి అభ్యర్థి కోనేటి అదిమూలం హాజరయ్యా రు.టీడీ పీ, జనసేన,బీజేపీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి,చిరంజీవి యా దవ్, పురుషోత్తం ముదిరాజ్ లు తమ పార్టీ శ్రేణులతో హాజరు కాగా, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో అభ్యర్థులు మాట్లాడుతు ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రానికి కూటమి పా లన,దేశానికి మోదీ పాలన అవసరం అన్నారు.ప్రస్తుత అందరూ కలిసి కట్టుగా, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ,ఓ ప్రణాళిక ప్రకారం, ముందుకు వెళ్ళాలి అని అన్నారు. కూటమిని గెలిపించు కునేందుకు కంకణ బద్దులు కావాలి అని సూచించారు.ఇందుకోసం కూటమి లోని పార్టీలు, ఇతరుల విమర్శలను ధీటుగా ఎదుర్కొనే రీతిలో ప్రజల్లో అవగాహనా కల్పిస్తూ,అంది వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకునే దిశగా అడుగులు వేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,బీజేపీ ,జనసేన, ఎంఆర్పిఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,కూటమి అభిమానులు పాల్గొన్నారు.

## వేదనారాయణ స్వామిని దర్శించుకున్న సుప్రీంకోర్టు జడ్జి

**వరదయ్యపాలెం, మేజర్న్యూస్:**సత్యవేడు నియోజకవర్గం లోని,నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామి ఆలయాన్ని సుప్రీంకోర్టు జడ్జి సంజయ్ కరీల స్వామి వారిని దర్శించుకున్నారు.ఆయనకు టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాటు చేసి ప్రసా దాలు పంపిణీ చేశారు.సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి,ఎస్సై ఓబయ్య,ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు బట్టాచార్యులు పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు జడ్జీ

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల విషయంలో రాజీ వద్దు

## జాయింట్ కలెక్టర్ ఆర్ఓ శ్రీనివాసులు



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, కమిషనర్ తదితరులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని చిత్తూరు నగర పాలక సంస్థ లో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ 172 చిత్తూరు నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల 2024 లో బాగంగా మే 13 న నిర్వహించే పోలింగ్ కేంద్రాలను బుధవారం ఉదయం 172 చిత్తూరు నియోజకవర్గం నగర పాలక సంస్థ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను నగర పాలక సంస్థ కమీషనర్,అర్బన్ తహశీల్దార్ మరియు ఏ ఆర్ ఓ లు. డాక్టర్ జె. అరుణ, శ్రీనివాసులు రెడ్డిలతో కలసి జాయింట్ కలెక్టర్ మరియు రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పరిశీలించారు.చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, ఫర్నిచర్స్ త్రాగు నీరు మరుగుదొడ్లు వీల్ చైర్స్ ర్యాంప్ లు, ఇంటర్ నెట్, మరుగుదొడ్లు, వంటి అన్ని రకాల మౌళిక సదుపాయాలు ఉన్నాయా లేవాని మళ్ళీ ఒక్కసారి పరిశీలించి,ఇంకా పోలింగ్ కేంద్రాల లో ఏమైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయించాలని కమీషనర్ ను తహశీల్దార్ ను ఆదేశించారు.ముందుగా పట్టణం లోన బాపు బాలభవనం నందు ఏర్పాటు చేసిన 44 పోలింగ్ కేంద్రం, పి సి ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన 66,67,68,69 పోలింగ్ కేంద్రాలను,డి ఈ ఓ ఆఫీస్ వద్ద ఉన్న జడ్పీ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన 76,78,79 కేంద్రాలను, జానకార పల్లి యం పి యు పి స్కూల్,దక్షణం 124 ఇదే కాంపౌండు లో తమిళ మీడియం స్కూల్ పడమర అందు చేసిన ఏర్పాటు చేసిన 145 పోలింగ్ కేంద్రాన్ని కాజూరు అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన 125 పోలింగ్ కేంద్రాన్ని ,ఇరువారం యం పి పి స్కూల్ నందు 111,112 ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పరిశీలించిన అనంతరం పోలింగ్ కేంద్రాల లో ఎంత మంది ఓటర్లు ఉ న్నారు ,15 వందల కంటే ఎక్కువ మంది ఓ టర్లు ఉన్నారాని వంటి వివరాలను బి యల్ ఓ లను అడిగి తెలు సుకున్నారు.డీఈఓ ఆఫీస్ పక్కన ఉన్న హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాల పరిశీలించిన తర్వాత రెండు పోలింగ్ కేంద్రాలకు ఒకే ర్యాప్ ఉండం వల్ల ఓటర్లకు ఇబ్బంది కలుగుతుందని ఇక్కడ మరొక్క ర్యాప్ ఏర్పాటు చేయించాలని మున్సి పల్ ఇంజనీరు ను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆర్ ఓ వెంట మున్సిపల్ ఇంజనీరు,వార్డుల సెక్రటరీ లు,బి యల్ ఓ లు,వి ఆర్ ఓ లు తదితరులు ఉన్నారు.

# బి.వి.ఎం శివశంకర్‌ను ఆశీర్వదించండి



**పలమనేరు, మేజర్‌న్యూస్:**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.వి.ఎం శివశంకర్ ఈ పేరు పలమనేరు నియోజకవర్గంలో అందరి నోళ్ళల్లో నా నుతోందన్నారు. ఎందుకంటే ఆయన నువ్వు రాయి నేను శిల్పి అనే ఒక మంచి పాట యూ ట్యూబ్లో మిలియన్ల వ్యూస్ లైకులు వచ్చిన పాటల నటుడు తర్వాత వచ్చిన ఎన్నో పాటలను సమాజానికి పనికి వచ్చేటు వంటి తల్లిదండ్రులు అన్నదమ్ముల అనుబంధం తన ఊరు ఎలా ఉండేది ఎలా అయిపోయింది. తెలుగు భాష ఇలాంటి సామాజిక స్పృహ కలిగిన ఎన్నో వీడియోలను యూట్యూబ్లో ప్రజలకు అందించి సుపరిచితుడుగా మారారు. గత నెలరోజుల నుండి పలమనేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని సమాజానికి ఏదైనా సేవ చేయాలనే యావతో పర్యటిస్తున్నారు. గతంలో ఎంతో కష్టపడ్డాను ఎంత సంపాదించినా పుట్టిన ప్రాంతాన్ని బాగు చేయాలి. అభివృద్ధి పరచాలి. అనే ఆలోచనలు నన్ను రాజకీయాల వైపు మళ్ళించాయన్నారు. గత 10 సంవత్సరాలుగా డీల పడిపోయిన కాంగ్రెస్ పార్టీని చేతుల్లోకి తీసుకొని బలంగా ఉన్న వైఎస్ఆర్సిపి లను టిడిపిలను నేను ఢీకొడతానంటూ కోడిపుంజులాగాప్రచారంలో దూసుకు పోతున్నారు. నేను డబ్బు సంపాదించడానికి రాజకీయాల్లోకి రాలేదు నియోజకవర్గంలో ఉన్న దేవాలయాలు స్కూల్స్ ఆసుపత్రులు అన్ని అబివృద్ధి చేసి చూపిస్తానంటూ సవాల్ విసిరారు.నన్ను ఆశీర్వదించండి మీ ఇంట్లో ఒక అన్నదమ్ములు లాగా ఒక బిడ్డ లాగా ఉంటా అంటూ తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉగాది పండుగ రోజున పురస్కరించుకొని మహిళలు తన కోసం కష్టపడుతున్న యువతను తను చేసిన కష్టపడిన పాటలను వారికి ప్రత్యేక స్క్రీన్ వేసి చూపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.వి.ఎం శివశంకర్ మాట్లాడుతూ... నేను తీసిన పాటలన్నీ పలమనేరు నియోజకవర్గంలో తీసినవే ఇంత మంచి లొకేషన్స్ కలిగిన పలమనేరును పర్యాటక ప్రాంత అభివృద్ధి చేయాలంటే నన్ను మీరు తప్పకుండా గెలిపించుకోవాలన్నారు. ప్రధాన పార్టీలైనటిడిపి, వైసిపి, అభ్యర్థులను ఢీకొంటున్నానన్నారు. తనకు పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.వి.ఎం శివశంకర్ కు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

# రాజారెడ్డికి ఘన సన్మానం

## ఆర్థిక చేయూతనిచ్చి ఐక్యత చాటిన హెూంగార్డులు

## 5లక్షల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ



హెూంగార్డుకు చెక్‌ను అందచేస్తున్న ఎస్పీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**హెూంగార్డు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన రాజారెడ్డిని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ హాజరై ఘనంగా సన్మా నించారు. హెూంగార్డు రాజారెడ్డి వోష సేవలకు కానుకగా జిల్లా హెూ ంగార్డులందరూ తమ ఒక్కరోజు వేతనాన్ని హెూంగార్డుకు ఆర్థిక చే యూతనిచ్చి, తమ ఐక్యత చాటుకున్నారు. సంబంధిత చెక్కును జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పదవి విరమణ పొందిన హెూంగార్డు రాజారె డ్డికి అందజేశారు. మంచి మనసుతో ముందుకు వచ్చిన జిల్లా హెూం గార్డుల ఐక్యతను జిల్లా ఎస్పీ అభినందించారు. అదనపు ఎస్పీ పరిపాలన వెంకట్రావు, యస్.బి డి.యస్.పి బాస్కర్ రెడ్డి, హెూంగార్డ్స్ డీఎస్పీ చిరం జీవి, ఆర్ఐ పోతురాజు, హెూంగార్డ్స్ ఇం చార్జ్ రమన య్యా పాల్గొన్నారు.

# పునబాకలో నెలవల సుడిగాలి ప్రచారం

## అభ్యర్థి విజయ్‌శ్రీకి అపూర్వ స్వాగతం...ముఖ్య అధిధులుగా పాల్గొన్న నెలవల పరసా భారీ ఎత్తున్న పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు



ప్రచారంలో పాల్గొన్న విజయ్‌శ్రీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:**మండలంలోని పునబాక గ్రామపంచాయతీ నందు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ సుడిగాలి ప్రచారం చేశారు. పునబాక గ్రామపంచాయతీ స్థానిక నాయ కులు వేలూరు హరినాయుడు,తాళ్ల యుగంధర్, యాగాని బెన్నీ పునబాక పోలయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి పరసా వెంకటరత్నం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయ్ శ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పునబాక పంచాయతీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ శింసనంభేటీ విజయ్ భాస్కర్ రెడ్డి , జనసేన పార్టీ మండల అధ్యక్షులు మల్లాం విజయ్ కుమార్, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్య నిర్వాహ కార్యదర్శి దేవా రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, సీనియర్ నాయకులు పేరం మధు నాయుడు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, కె.వి నాయుడు, మురళి నాయుడు, వట్టికుండల శేఖర్ నాయుడు, మేక పిల్ల వెంకటేష్, మారాబత్తిన గురవయ్య, గంగా బత్తిన రామకృష్ణయ్య, రాపూరు పరుశురాం, వేలూరు రమణయ్య నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



అధికారులకు సూచనలు ఇస్తున్న ఎంపీడీవో

**కోట, మేజర్‌న్యూస్:**కోట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ సెక్రటరీలకు ఎంపీడీవో శంకరయ్య బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు.పోలింగ్ కేంద్రాలలో ఫ్యాన్లు, లైట్లు, నీరు, టాయిలెట్లు సమృద్ధిగా ఉండేలా చూసుకో వాలన్నారు. కుర్చీలు, వీల్ చైర్, ర్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బంది వచ్చేటప్పటికి ఎలాంటి అసౌకర్యం ఉండకూడదు అన్నారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాలలో మామిడాకులు, పూలతో అలంకరించి పోలింగ్ కేంద్రాల్లో పరిశుభ్రంగా పండగ వాతావరణం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి శ్రీనివాసులు, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి అమర్



**పలమనేరు, మేజర్‌న్యూస్:**పలమనేరు మున్సిపల్ చిత్తూరు జిల్లా ఈడిగ సంఘం అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ దీపికా క్రిష్ణమూర్తి జన్మదిన వేడు కల్లో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణమూర్తికి శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాజీ మంత్రిని ఘనంగా సన్మానించారు. సీనియర్ నాయకులు ఆర్.వి.బాలాజీ, బ్రహ్మయ్య, బి ఆర్ సి కుమార్, ఆర్ బి సి కుట్టి, నాగరాజ్, గిరి, ఖాజా,భాస్కర్,సోమశేఖర్ నాయుడు,శ్రీధర్, మదన్, చెంచు రెడ్డి,రూపేష్, జగదీష్ నాయుడు, బాబు నాయుడు, జగదీష్, గంటా వూరు వెంకటరమణ, విజయ్‌లతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చక్రం తిప్పిన రమేష్-నిరాశలో నరసింహులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**జీడి నెల్లూరు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి మేనల్లుడు రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రయత్నించి చివరకు తన ప్రయత్నం విఫలం కాకుండా కాంగ్రెస్ పార్టీ టికెట్ను సంపాదించుకోవడంలో కృతకృత్యులయ్యారు. రమేష్ బాబు కార్వేటినగరం మండలం పాదిరి కుప్పం గ్రామానికి చెందినవారు. స్వయానా డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి మేనల్లుడు. డిప్యూటీ సీఎంతో ఉన్న అవినాభావ సంబంధాలతో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పరిచయాలతో పాటు నాయకులతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకున్నారు. కాగా ఇటీవల మేనమామకు మేనల్లుడు అయిన రమేష్‌ల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గు మనే పరిస్థితులు దాపురించాయి. రమేష్ బాబు బాహాటంగా డిప్యూటీ సీఎం పై విమర్శలు గుప్పిస్తూ పత్రికలకు ఎక్కారు. మేనమామ అయిన డిప్యూటీ సీఎంకు జీడీ నెల్లూరులో వైసిపి పార్టీ టికెట్ ను ఇవ్వరాదని పత్రికలకు ఎక్కి గగ్గోలు పెట్టారు. అయినప్పటికీ వైఎస్ఆర్సిపి పార్టీ నారాయణస్వామికి కాకుండా తన కుమార్తె అయిన కృపాలక్ష్మికి జీడీ నెల్లూరు వైసీపీ అభ్యర్థిగా ప్రకటించడంలో నారాయణస్వామి సఫలీకృతులయ్యారు. చేయునది లేక ఎలాగైనా మేనమామ కుటుంబంపై పోటీ చేయాలన్న తలంపుతో రమేష్ బాబు, ఏపీ సిసి అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో రెండు వారాల క్రితం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అంతటితో ఆగకుండా జీడీ నెల్లూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించుకోవడంలో కృతజ్ఞులయ్యారు. కాగా 2014, 2019 ఎన్నికల్లో జీడీ నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ నరసింహులు పోటీ చేసి ఓటమి చెందారు. అయినప్పటికీ మనో ధైర్యం కోల్పోకుండా సానుభూతి పనిచేస్తుందని ఈసారైనా ఎన్నికల్లో విజయం సాధించాలన్న తపనతో కాంగ్రెస్ అధిష్టానానికి తమకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ను కేటాయించాలని మొరపెట్టుకున్నట్లు తెలిసింది. అయినప్పటికీ రమేష్ బాబు కాంగ్రెస్ అధిష్టానంతో జరిపిన చర్చలు వారి మెప్పును పొంది టికెట్ను సాధించుకున్నారు. దీంతో డాక్టర్ నరసింహులుకు నిరాశే ఎదురయింది. ఏది ఏమైనా జీడీ నెల్లూరు నియోజకవర్గంలో మారిన అభ్యర్థుల ప్రకటనతో ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో నన్న ఆసక్తి మొదలైంది.



## అధికారులు నివేదికలు ఏరోజుకారోజు పొందుపరచాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** వివిధ నోడల్ అధికారులు చేపట్టిన విధుల పురోగతిపై డిఆర్ఓ పెంచల కిషోర్ సమీక్షించి నివేదికలు ఎప్పటికప్పుడు అప్డేట్‌గా ఉండాలని, ఎన్నికల మార్గదర్శకాల మేరకు అందరూ నడుచుకోవాలి అని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా నోడల్ అధికారులతో డిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ అందరు నోడల్ అధికారులు వారి అప్డేటెడ్ నివేదికలు రూపొందించి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని, ఎన్నికల కమిషన్ నుండి వచ్చే మార్గదర్శకాల మేరకు అందరూ నడుచుకోవాలి అని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల రద్దీకి అనుగుణంగా డివైడర్ల నిర్మాణం

**- నగర కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక దర్గా కూడలిలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను కమిషనర్ డా. జె అరుణ బుధవారం ఉదయం పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహం ఉన్న సర్కిల్ పునర్నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. గ్రీనరీ పెంచడంపై అధికారులతో చర్చించారు. దర్గా సర్కిల్లో దిశా పోలీస్ స్టేషన్ వైపు ఉన్న డివైడర్లను తగ్గించే పనులను పరిశీలించారు. వాహనాల రద్దీకి అనుగుణంగా డివైడర్లను పునర్నిర్మించాలని ఆదేశించారు. దర్గా కూడలిలో జరుగుతున్న పునర్నిర్మాణ, సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, డీఈ రమణ, ఏఈ లోకేష్ పాల్గొన్నారు.



# ఓటర్లు ఏదైనా గుర్తింపు కార్డు చూపించాలి

- **లేని వారు ప్రత్యామ్నాయంగా ఫొటో గుర్తింపు కార్డులు చూపించాలి**
- **12 రకాల గుర్తింపు కార్డులు చూపించి ఓటు వేయవచ్చు**
- **ఓటర్లంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**

**తిరుపతి మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు - 2024లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన సమయంలో ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫోటో గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చున్నారు.



ఎలక్షన్ కమీషన్ 1993 ఆగస్టు 28వతేదీన ఎలక్టర్ల ఫొటో ఐడెంటిటీ కార్డ్‌ని ఎలక్టర్లందరికీ జారీ చేయాలని నిర్దేశిస్తూ ఆదేశాలు ఇవ్వబడినాది.

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎపిక్ జారీ చేసిన ఓటర్లు తమ ఓటు వేసే ముందు తమ గుర్తింపు కోసం ఎపిక్ పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు వేయాలన్నారు. ఎపిక్ లభ్యంగా లేని ఓటర్లు ఈ కింది ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు పత్రాలలో ఒక దానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చున్నారు.

- ఏదైన గుర్తింపు కార్డులు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చుంటే:

1. ఆధార్ కార్డ్,
2. MGNREGA జాబ్ కార్డ్,
3. బ్యాంక్/ పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్‌లు,
4. కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్,
5. డ్రైవింగ్ లైసెన్స్,
6. పాన్ కార్డ్,
7. NPR కింద RGI జారీ చేసిన స్మార్ట్ కార్డ్,
8. భారతీయ పాస్‌పోర్ట్,
9. ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,
10. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం/ పీఎస్‌యూలు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోతో కూడిన సేవా గుర్తింపు కార్డులు,
11. ఎంపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు
12. ప్రత్యేక వైకల్యం ఐడి కార్డ్, సామాజిక న్యాయం, సాధికారత, భారత ప్రభుత్వం.

పైన పేర్కొన్న 12 రకాల గుర్తింపు కార్డులను ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమీషన్ కల్పించిన ఈ అవకాశాన్ని ఓటర్లంతా అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్నికలపై ప్రజలకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** మేలో జరుగునున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలపై ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శానప్ప కాలనీ, అంబేద్కర్ కాలనీ ప్రాంతాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి స్థానికులతో సమావేశం నిర్వహించి ఎన్నికలపై అవగాహన కల్పించారు. ముందుగా రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో ఆర్డీవో నిశాంత్ రెడ్డి, సీఐ తమీమ్ అహ్మద్ కలసి కవాతు నిర్వహించి ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచిస్తూ ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. అలాగే ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ మురళీమోహన్ రావు, ఎస్సై రామాంజనేయులు, బిఎస్ఎఫ్ ఎస్సై జి.సి.ఘోష్ వారి ఆధ్వర్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. బుధవారం కోమల్ రెడ్డి జంక్షన్ నుంచి ఆంజనేయస్వామి కాలనీ, జయశంకర్ కాలనీ, తుడ ఫ్లాట్స్, రాయల్ నగర్, ఆర్ సి రోడ్డు,



అన్నమయ్య సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్డు, న్యూ బాలాజీ కాలనీ ప్రాంతాలలో సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలలో బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఫ్లాగ్ మార్చ్ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్, ఎస్వియూ క్యాంపస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

# నేడు రంజాన్ వేడుకలు

- **నమాజ్‌కు సిద్ధమైన దర్గాలు, ఈద్గా మైదానాలు**
- **ఉదయం 9: 30 గంటలకు సామూహిక నమాజ్ ప్రారంభం**
- **మైదానాల్లో చేపడుతున్న సౌకర్యాలను పరిశీలించిన ముస్లిం నేతలు**

జిల్లా వ్యాప్తంగా పరమ పవిత్రమైన రంజాన్ వేడుకలు గురువారం ముస్లింలు అత్యంత పవిత్రంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. నెల రోజుల పాటు నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేసి చివరి రోజు వెలవంకను దర్శించుకొని సామూహిక నమాజ్ ప్రార్ధనలతో రంజాన్ పండుగను జరుపుకోవడం అనవాయితీ. ఇందులో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఈద్గాలు, దర్గాలు రంజాన్ సామూహిక ఈదుల్ ఫితర్ నమాజు సన్నిద్ధమయ్యాయి. సామూహిక నమాజ్‌కు హాజరయ్యే ముస్లిం సోదరులకు అవసరమైన చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యాలు వంటి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

**రంజాన్ వేడుకలకు ఈద్గా మైదానం....**

గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎస్వీయూనివర్శిటీ సమీపంలోనున్న ఈద్గా మైదానం సర్వ సౌకర్యాలతో సన్నిద్ధమైంది. ఈద్గా మైదానంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ముస్లిం పెద్దలు, ముతవల్లీలు, ముస్లిం సోదరుల ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజు ప్రారంభం కానుంది. రంజాన్ సామూహిక నమాజ్ కు తిరుపతి నగరంలోని ముస్లిం సోదరులు సుమారు 20 వేల మంది హాజరు కానున్నారు. గత 10 ఏళ్లగా రంజాన్ పర్వదినాని ఈద్గా మైదానంలో ముస్లింల ప్రార్థలకు అవసరమయ్యే మౌలిక వసతులను మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేది. అయితే ఈ ఏడాది రంజాన్ పండుగ వేళ ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా మున్సిపల్ కార్పొనరేషన్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు నిరాకరించారు. దీంతో రంజాన్ ప్రార్థనలకు ఈద్గా మైదానంలో సదుపాయాలు కల్పించాలని ముస్లింలు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో భూమన కుటుంబం చర్చించి పవిత్ర రంజాన్ ప్రార్థనలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు చొరవ తీసుకున్నారు. ముస్లింల కోరిక మేరకు భూమన కుటుంకుల ఈద్గామైదానంలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. వేసవి నేపథ్యంలో పెండాలు, గ్రీన్ మ్యాట్లు ఏర్పాటుతో పాటు త్రాగునీటి సౌకర్యం వంటి అన్ని ఏర్పాట్లతో రంజాన్ ప్రార్ధనలకు ఈద్గా మైదానాన్ని సన్నిద్ధం చేశారు. చలువ పందిళ్లు, త్రాగునీరు, ఏసీలు, నీటి ట్యాంకర్లు వంటి సదుపాయాలతో చాలా చక్కటి సౌకర్యాలు కల్పనతో సిద్ధమైన ఈద్గామైదానంలో యావత్ ముస్లింలు పవిత్ర ఈదుల్ ఫితర్ సామూహిక నమాజుకు సన్నిద్ధమయ్యారు. ఈ మేరకు ఈద్గాలో అవసరమైన ఏర్పాట్లను ఈద్గా అధ్యక్షుడు ఎస్. ఖాదర్భాషా, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, హిందూస్థానీ రఫీ, గఫూర్, చాంద్భాషా, నిషార్, చోటా చాంద్భాషా దగ్గరుండి పరిశీలిస్తూ దగ్గరుండి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ రోజున ఈద్గాలో ప్రార్ధనల నిర్వహణకు లక్కీడిప్ పద్ధతితో ముస్లిం పెద్దలు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది అమీనా మసీద్ ద్వారా హాఫీజ్ అబ్దుల్ రహమాన్ ఇమామ్ ప్రార్ధనలు చేపట్టేలా ముస్లిం పెద్దలు, మసీదు ముత్తవలుల నిర్ణయించినలు తెలిపారు. రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం



ఉదయం 9:30 గంటలకు సామూహిక నమాజు ప్రారంభమవుతుందని తెలిపారు. అందుచేత రాజకీయ పార్టీల ప్రతినిధులు 9 గంటలకు హాజరై శుభాకాంక్షలు తెలపాలని కోరారు. అనంతరం ముస్లింలు సామూహిక నమాజ్ ఉంటుందన్నారు.

- తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్

## గీజర్స్ వితరణ




**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోటరీ క్లబ్ ద్వారా అనేక మాలిక వస తులు అందించారని, రాబోయే రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తా మని ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యామ్ యాదవ్ వెల్లడించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రొటేరియన్ వజ్రాల శివరామరెడ్డి దాతృత్వంతో గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు అప్పుడే పుట్టిన నవ శిశువులకు వేడి నీళ్లతో స్నానం చేసేందుకు అవసరమైన సుమారు 20,000 రూపాయల విలువైన రెండు గీజర్లును హాస్పిటల్ డాక్టర్ రాజా కి అందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, స్వరూప్, ముని గిరీష్ దశరథరామిరెడ్డి, పివి కృష్ణయ్య, ఆర్ ఎం ఓ రవికుమార్ ,ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి, హెడ్ నర్స్ గౌరీ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 42 మంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా



**సోమల, మేజర్ న్యూస్ :** టీడీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సోమల మండలం పరిధిలో 42 మంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా చేశారు. పొదలగుంటపల్లె సచివాలయంలో 21 మంది, అన్నెమ్మ గారిపల్లె సచివాలయంలో ముగ్గురు, ఇరికిపెంట సచివాలయంలో 4 మంది , 81 చిన్న ఉప్పరపల్లె సచివాలయంలో ఒక్కరు,సోమల 1 సచివాలయంలో 5 మంది, వల్లిగట్ల సచివాలయంలో 9 మంది చొప్పున 6 పంచాయతీల పరిధిలో 42 మంది రాజీనామాలు చేశారు. బుధవారం రాజీనామా లేఖలను స్థానిక పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఎంపీడీఓ నారాయణకు అందజేశారు.రాజీనామాలను ఆమోదించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను చేరవేస్తున్న తమపై టీడీపీ నాయకులు నిందలు వేయడం దారుణమన్నారు.నిశ్వార్థంగా సేవ చేసే తమపై చేస్తున్న వ్యాఖ్యలకు నిరసనగా రాజీనామా చేసినట్లు తెలిపారు.తామంతా కలిసి కట్టుగా పనిచేసి మరొక సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి,పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ)సభ్యులుగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

### టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో

# కోలాటం పండరి భజన

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** క్రోధి తెలుగు నామ సంవత్సర ఉగాది సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానము సహకారంతో గూడూరు ప్రజా అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో గూడూరు శ్రీ భద్రకాళి సమేత శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానములో. తాళమ్మ కోలాట బృందం భజన గురువు చే శ్రీనయ్య పండర భజన, కోలాటం మోర మోహన్ కృష్ణ సిద్ధాంతి చే ఉగాది ముఖ్య విశేష ఉపన్యాసము అత్యంత అద్భుతంగా నిర్వహించారు. టీ.టీ.డీ ఉమ్మడి నెల్లూరు జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ కోఆర్డినేటర్ స్వామి నాయక్ ధార్మిక సలహా మండల సభ్యులు దగ్గోలు సురేంద్రబాబు,నెల్లూరు జయరామయ్య, నాస్నం రఘు, ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా స్వామి నాయక్ మాట్లాడుతూ తెలుగు నామ సంవత్సర ఉగాది పురస్కరించు కొని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఇంతటి అద్భుతమైన కార్యక్రమం ఏర్పాటు చేయటం చాలా ఆనందంగా ఉంది ఇలాంటి చక్కటి కార్యక్రమానికి హిందు ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక సలహా మండలి సభ్యులను ఆహ్వానించినందుకు ప్రజా అభ్యుదయ సేవా సంస్థ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.. ఇలాంటి అద్భుతమైన దైవ కార్యక్రమాలు మరెన్నో మీరు చేయాలని మా పూర్తి సహకారం తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ఉమ్మడి నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ గా నాకు సాధ్యమైనంత వరకు సహకారం అందేలా చూస్తానని ప్రజా సేవా సంస్థ అధ్యక్షులైన దగ్గోలు సురేంద్రబాబు కి హామీ ఇచ్చారు. ఇంతటి పర్వదినాన వీరభద్ర స్వామి దేవస్థానంలో తాళమ్మ కోలాటం బృందం అత్యంత అద్భుతంగా కోలాటం పండరి భజన ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి గురువులు తిరుపతి స్వామి, బట్టా గోపి యాదవ్, జ్ఞాన ప్రకాష్ (రాఘవయ్య) ,వేమిరెడ్డి సందీప్ రెడ్డి, అన్నం మురళి, గుద్దేటి విజయ్ కుమార్, కొనతం సురేష్, ఉప్పల పెంచల గౌడ్, ప్రసాద్ గౌడ్, దగ్గోలు పృథ్వి, వంశి, రమణయ్య, సుశాంత్ భూషణ్ (చందు) తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### - ఎన్నికల ప్రచారంలో గాలి భాను ప్రకాష్



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని తాను నగర నియోజకవర్గం నుంచి గెలుపొందుతానని ఇదే క్రమంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని టీడీపీ అభ్యర్థి గాలి భాను ప్రకాష్ తెలిపారు బుధవారం పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సూపర్ సెక్స్ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ తాము అండగా ఉంటామని భరోసానిచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా ఆయన అభ్యర్థించారు అంతకుముందు ఉమ్మడి అభ్యర్థులు గాలి భాను ప్రకాష్ కు ఘన స్వాగతం పలికి పదవ వార్డు పర్యటనకు స్వాగతం పలికారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతను ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు నేను అండగా ఉంటానని తెలియజేశారు. అలాగే పిల్లారిపట్టు భూతి ఇంచార్జ్ నాగరాజు కూడా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడినవారిని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ జీవరత్నం నాయుడు, ఎన్ఎన్. ధనపాల్, షణ్ముగరెడ్డి, డి.ఎస్ గణేష్, కరుణాకర్, యుగంధర్, అశోక్, ఆనంద్, జనసేన నాయకుడు మహేష్, జగదీశ్వరరాజు, వార్డు ప్రెసిడెంట్ డిజి.ధనపాల్, శ్రీనివాసులు, సాయి, మునేంద్ర, క్రిష్ణ చైతన్య, తిరిష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి ఓటేయండి. అభివృద్ధి, సంక్షేమానికి చోటివ్వండి

### : డాక్టర్ పాశం సునీల్ కుమార్

**చిట్టమూరు మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటేసి అభివృద్ధి, సంక్షే మానికి చోటివ్వాలని ఆ పార్టీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కోరారు. బుధవారం చిట్టమూరు మండలం, ఎల్లసిరి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.పేదల అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమన్నారు.గత ఐదేళ్లలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని,తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలతో పేదల బతుకుల్లో వెలుగులు నింపనున్నాయన్నారు. వైకాపా ఏకగ్రీవ పంచాయతీ ఎల్లశిరి సర్పంచ్ ఏనుగుల కవిత, వైయస్సార్ సీపీకి చెందిన 20 కుటుంబాలు మాజీ సర్పంచ్ పోలిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాశం సునీల్ కుమార్ సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. సర్పంచ్‌గా మూడేళ్లల్లో గ్రామానికి ఎటువంటి అభివృద్ధి చేసుకోలేకపోయామని, చంద్రబాబు, తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరినట్లు సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్ర రెడ్డి,,జనసేన నాయకులు అక్బర్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతి రెడ్డి, మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు, తిరుపతి పార్లమెంటు రైతు కార్యదర్శి మారంరెడ్డి జనార్దన్ రెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షులు కావులూరు చెంచురామయ్య ఆచారి,కామిరెడ్డి సునీల్ రెడ్డి, దువ్వూరు మస్తాన్ రెడ్డి,వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి,ఎస్.కె రషీద్,దొడ్డగ వెంకట రమణయ్య,వామనరావు, బసవనూరు వెంకటేశ్వర్లు, సిహెచ్ మురళీధర్,బత్తల బలరామయ్య, పోచారెడ్డి రాజారాం రెడ్డి,ప్రతాప్ రెడ్డి, అన్నమేటి మణి,మోపూరు లక్ష్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గర్భిణులు వైద్యుల సూచనలు పాటించాలి

### - వైద్యాధికారిణి డాక్టర్ సోనియా

**సోమల, మేజర్‌న్యూస్:** గర్భిణులు వైద్యులు సూచించిన విధంగా వైద్య పరీక్షలు చేయించుకుంటూ పౌష్టికాహారం స్వీకరిస్తూ తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండే విధంగా నడుచుకోవాలని పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సోనియా అన్నారు. బుధవారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద గర్భవతులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల గర్భవతులు వైద్యుల వద్ద చెకప్ చేయించుకోవాలని, వెయ్యి రోజుల పాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. గర్భిణీగా ఉన్న సమయంలో పాలు గుడ్లు వీలైనన్ని ఎక్కువసార్లు తీసుకోవాలని, లేదా కనీసం వారంలో 6 సార్లు అయినా ఆహారంగా తీసుకోవాలని, ఆకుకూరలు, నారింజ రంగు కూరగాయలు, పండ్లు తినాలని గర్భవతులకు సూచించారు. గర్భవతులు తినే ఆహారంలో సజ్జలు రాగులు, కొర్రలు లాంటి చిరుధాన్యాలను తినడం భోజనం తర్వాత ఐఎఫ్ఏ టాబ్లెట్ కచ్చితంగా వేసుకోవడం చేయాలని సూచించినట్లు ఆమె తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సకాలంలో ఇంటి పన్నుచెల్లించి రాయితీ పొందండి



- మున్సిపల్ కమిషనర్ ఎం రమేష్ బాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం పురపాలక సంఘం 2024-25 మొదటి, రెండవ ఆర్థిక సంవత్సరానికి గాను చెల్లించవలసిన ఇంటి పన్నులు, ఖాళీ జాగా పన్నులను, 30-04-2024 లోగా చెల్లించి ప్రభుత్వం కల్పించిన ఏక మొత్తంలో అసలు నందలి 5 శాతం రాయితీని పొందాలని శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం కమిషనర్ ఎం. రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు 22 సచివాలయములలో పన్నులు చెల్లించుటకు 22 కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగినదని, ప్రజలు తమ వార్డు సమీపంలో సచివాలయంలో పన్నులు చెల్లించగలరని తెలియజేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘ కార్యాలయం నందలి పన్నులు చెల్లించుటకు ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై పన్నులను సకాలంలో చెల్లించి, ప్రభుత్వం కల్పించిన ఏక మొత్తంలో అసలు నందు 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకొని పట్టణాభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు.

## జేఈఓ గౌతమికి శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్త కార్యనిర్వహ ణాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎం గౌతమికి టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధ వారం ఆమె కార్యాలయంలో పుష్ప గుచ్చాన్ని అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, సభ్యులు పెరుమాల్, మురుగన్, మునీంద్ర, వెంకటేశ్వర బాబు, జల్లా శివ, తులసమ్మ, సారిక, ధరణి కుమార్, తేజేశ్వర్ రెడ్డి, రవి కుమార్, యుగంధర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్,వినోద్, హరిహర ప్రసాద్, శ్రీబాబు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేస్తూ జ్ఞాపకాలు అందజేశారు.

## రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు సన్మానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలం ఆర్‌కెవిబి పేట గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మారుసాని గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్నారు.

## ఉమాదేవికి డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పరిశోధక విద్యార్థిని ఎన్.ఉమాదేవికు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఎం. దామ్లా నాయక్ బుధవారం తెలిపారు. ఆమె విశ్రాంత ఆచార్యులు బి. వెంకటచలపతి మార్గదర్శకత్వంలో ఏ స్టడీ ఆన్ వెస్ట్ మేనేజ్మెంట్ ఆఫ్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ చిత్తూర్ డిస్టిక్ ఇన్ ద స్టేట్ ఆఫ్ ఏపీ అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు.

## సముద్రంలో చేపల వేట నిషేధం



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తూర్పు బంగాళాఖాతం సముద్రం లో మోటారు పడవల ద్వారా చేపల వేట చేయరాదని రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ, డైరీ డిపార్ట్మెం ట్, మత్స్యశాఖ సంయుక్తంగా ఉత్త ర్వులు జారీ చేశారు. చేపలు, రొ య్యల జాతులు సంతానోత్పత్తి కాలములో తల్లి చేపలు, తల్లి రొయ్యలను సంరక్షించడం, వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం, తద్వారా సముద్ర మత్స్య సంపదను సుస్థిరత సాధించడం, మత్స్యకారుల జీవన అభివృద్ధి చేసుకోవడం కొరకు ఏప్రిల్ 15వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు ప్రభుత్వము వేట నిషేధము చేయడమైనది. కోట మండల మత్స్యకారులందరూ ఈ నిషేధ ఉత్తర్వులను అనుసరించి సముద్రంలో మోటారు పడవల ద్వారా ఎలాంటి చేపల వేట చేయకుండా మత్స్య అభివృద్ధికి సహకరించగలరు. నిషిద్ధ ఉత్తర్వులను ఉల్లంఘించి చేపల వేట చేసిన యెడల ఆయా బోట్ల యజమానులపై ఆంధ్రప్రదేశ్ మత్స్య శాఖ తగు చర్యలు తీసుకొనబడును. వేట నిషిద్ధ కాలమును కచ్చితంగా అమలు చేయుటకై మత్స్యశాఖ, కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవీ, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేయడమైనది. మత్స్యకారులందరూ సహకరించ వలసిందిగా కోరడమైనది.

## పార్థసారధిరెడ్డిని కలిసిన మాజీ మంత్రి అమరనాథ రెడ్డి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పలమనేరు అభ్యర్థిగా పోటీ చేసిన పార్థసారథి రెడ్డిని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి బుధవారం పెద్దపంజాణి మండలం వలసపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో కలిశారు. మాజీ మంత్రి అమర్నాథరెడ్డి కాంగ్రెస్ నాయకుడు పార్థసారధి రెడ్డిని, వారి కుటుంబీకులను కలసి మాట్లాడడం ప్రాధాన్యం సంత రించుకుంది. ఈ సందర్భంగా పలమనేరు నియోజకవర్గంలో గతంలో జరిగిన సంఘటనలను, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురించి ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో గంగవరం, పెద్దపంజాణి మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నడివీధి గంగమ్మ జాతర

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టి పేట పందిళ్ళపల్లి పంచాయతీ గ్రామాల్లో గ్రామదేవతలకు జాతరలు నిర్వహించారు మేకల చిన్నేపల్లి చుక్కావారిపల్లి పందిళ్ళపల్లి బాలసముద్రం ముదిరెడ్డిపల్లి నడుమూరు కొత్తపల్లి ఎరగంగనపల్లి తదితర గ్రామాల్లో జాతరలు జరిగాయి ఉగాది అయిన మరుసటి రోజున ఆయా గ్రామాల్లో గ్రామదేవతలకు జాతరలు నిర్వహించడం ఆనవాయితీ ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఆయా గ్రామాల మహిళలు గ్రామ దేవతలకు దీపారాధన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. జంతుబలులు కూడా జరిగాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



# శ్రీకాళహస్తిలో జోరుగా టీడీపీ ప్రచారం

**– తెలుగుదేశం నేత బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 28 వవార్డులో ఎన్నికల ప్రచారంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వైకాపాని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. వైసిపి నాయకుల బెదిరింపులకు వలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లు ను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది, మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా ఎన్‌డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ కంట రమేష్, కాసారం రమేష్, గంగిరెడ్డి, బాబు, భాస్కర్ గౌడ్ బీజేపీ నాయకులు కండ్రిగ ఉమా, గరికపాటి రమేష్, చెంగల్ రాయులు రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.



రుయా ఆస్పత్రి వద్ద పేదలకు
అన్నదానం చేస్తున్న టీడీపీ నాయకులు

## ఘనంగా పులుగోరు మురళి పుట్టినరోజు వేడుకలు

**– అలిపిరిలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు**
**– రుయా వద్ద 1000 మందికి అన్నదానం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మాజీ తిరుపతి టౌన్ బ్యాంకు చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన మద్దతుదారులు అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి శ్రీవారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే టిడిపి నాయకులు ముని రామయ్య ఆధ్వర్యంలో రుయా హాస్పిటల్ వద్ద సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. పులిగురు మురళి కృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి నైనర్ మహేష్ యాదవ్, కంకణాల రజినీకాంత్ నాయుడు, గాలి పవన్ చౌదరి, గంజి సుధాకర్ రెడ్డి, దుష్యంత్, నాగ ప్రతాప్, గుణ పాల్గొన్నారు.

## నిరూపయోగంగా మినీ ఆటోలు...

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**
**సిపిఐ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్ డిమాండ్**

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికులకు అందించిన మినీ ఆటోలు నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుత్తూరు మున్సిపాలిటీకి మూడు నెలల క్రితమే మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం కార్మికుల పని భారం తగ్గించడం కొరకు 13 మినీ ఆటోలను ప్రభుత్వం అందించారు. మంత్రి చేతుల మీదుగా ప్రారంభించి పత్రికలకు ప్రకటనలు తప్ప మున్సిపల్ అధికారులు కార్మికులకు అందించకుండా మూడు నెలల నుండి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా ఉందన్నారు. మున్సిపల్ అధికారులు, కమిషనర్ స్పందించి కార్మికులకు పని భారం తగ్గించాలని నిరుపయోగంగా పడి ఉన్న వాహనాలను కార్మికులకు అందించి మున్సిపల్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.



నిరుపయోగంగా ఉన్న మినీ ఆటోలను చూపుతున్న సిపిఐ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్

# వైకాపా నాయకులు టీడీపీలో చేరిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఓబుళయపల్లి గ్రామం ఎస్టీకాలనీ వాసులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఊరందూరు గ్రామంలో నియోజకవర్గ టీడీపీ –జనసేన –బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు వెర్రి శ్రీనివాసులు, వెర్రి ప్రసాదు, వెర్రి గేరటయ్య, వెర్రి బలరామ్, లక్ష్మయ్య, చిన్నయ్య, వెంకటముని నాయుడు, పాపిరెడ్డి వెంకటరమణ రెడ్డి 30 మంది ఉన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కోసం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిన ఆకుల గురుమూర్తి:**

పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త యువ నాయకుడు ఆకుల గురుమూర్తి, నాగమ్మ, సునీత, సుబ్రహ్మణ్యం, గిరి, కళావతి నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీలో చేరుతున్న ఆకుల గురుమూర్తి, వైకాపా పార్టీ నాయకులు



## నామినేషన్ల ప్రక్రియకు అందరూ సహకరించండి

### : ఎన్నికల అధికారిణి అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** 2024 మే నెలలో జరుగునున్న సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఎన్నికల అధి కారిణి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. నామినేషన్ల ప్రక్రియపై నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సాయం త్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి అదితి సింగ్ మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ జరుగుతుం దన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నామినేషన్ల వేయనున్న అభ్యర్థులు కూడా నిబంధనల మేరకు నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుం దన్నారు. 6,7,8 ఫామ్స్ ఈ నెల 15వ తేదీ వరకు గడువు ఉందన్నారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో రేణిగుంట వద్ద గల గోడౌన్ నందు ఈ వి యం ల రాండమైజేషన్ చేస్తామని, పూర్తైన వాటిని ఎప్పటికప్పుడు స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రి యకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు రావాలన్నారు. నామినేషన్ల స్వీకరణ రిటర్నింగ్ కార్యాలయం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తున్నామని, అందరి యొక్క అనుమానాలు నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చేస్తున్న ఈ కార్యక్రమాల్లో అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ నారాయణ రెడ్డి, డి.టి. జీవన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లోని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎస్పీ మణికంఠ, డిఆర్ఓ పుల్లయ్య లతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విధులకు హాజరవుతున్న 12 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు మే 03 వ తేది నుండి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 12న ర్యాండమైజేషన్ నిర్వహించనున్నట్లు తద్వారా పిఓ, ఏ పి ఓ,ఓపిఓ లకు పోలింగ్ రోజున వారు పనిచేయవలసిన నియోజకవర్గం కేటాయించ బడుతుందని, సంబంధిత ఆర్ఓలు నిర్వహించే శిక్షణా కార్య క్రమాలకు వీరు హాజరు అవుతారని తెలిపారు. ప్రచారాలు నిర్వహణకు సంబంధించి వివరాలు అందిస్తూ సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో అనుమతి పొందాలని తెలిపారు. దివ్యాంగులు, 85 సంవత్సరాల పైబడ్డ వారు ఇంటి వద్ద నుండి ఓటు వేసే ప్రక్రియకు సంబంధించి ఈ నెల 21 నుండి బిఎల్ ఓల ద్వారా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ విధంగా ఓటు హక్కువినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు త్వరలో రానున్నాయని తెలిపారు.. రాజకీయ పార్టీలు క్షేత్ర స్థాయిలో తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి లేదా సంబంధిత నియోజకవర్గాల ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. బాణాసంచా నిషేధమని తెలిపారు.జిల్లా ఎస్పీ మణికంఠ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీల వారు ప్రచారం గురించి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ముందస్తు సమాచారం అందించాలని, తద్వారా వివిధ పార్టీల వారు ఒకే ప్రాంతంలో ఒకే సమయంలో ప్రచారం నిర్వహించుకోకుండా తగిన సమయం సంబంధిత పోలీస్ అధికారులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు 07 కంపెనీల ప్రత్యేక దళాలు రావడం జరుగుతుందని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో నిరంతరం పరిశీలనతో పాటు పెట్రోలింగ్ కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాజకీయ పార్టీలు ఇంటింటి ప్రచారానికి సంబంధించి ఎన్నికల సంఘం నుంచి తగు ఆదేశాలు రావలసిన వున్నదని, సమస్యాత్మక ప్రాంతాలలో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ వ్యవస్థ నిర్వహించడం జరుగు తున్న దని, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సమష్టిగా పూర్తి సహకారం అందివ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, కాంగ్రెస్ ప్రతినిధి పరదేశి, సిపిఎం ప్రతినిధి గంగరాజు, సయ్యద్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఉదయ్, ప్రతాప్ టిడిపి ప్రతినిధులు సి.ఆర్ రాజన్, సురేంద్ర కుమార్, గోవిందం యాదవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

## తిరుపతిలో దొంగ ఓట్లను అడ్డుకుంటాం

- జీవకోనలో అన్ని డివిజన్లో వైకాపా ఖాళీ - పవన్ సిద్ధాంతాలను వచ్చే జనసేనకి యువత
- వైకాపాకి రాజీనామా చేసి జనసేనలో చేరిన శివ మిత్ర బృందం
- కేంద్రం రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం : ఎమ్మెల్యే అభ్యర్థి అరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజక వర్గంలో దొంగ ఓట్లను అడ్డుపెట్టుకుని గెలవాలని చూస్తున్నారని, తప్పకుండా దొంగ ఓట్లను అడ్డుకొని కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తామని తెలుగుదేశం బిజెపి బలపరిచిన ఉమ్మడి కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం నగర పరిధిలోని జీవకోన ప్రాంతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు కర్పూర హారతులు పట్టి స్వాగతం పలికి బాణాసంచా పేల్చి డప్పులతో అరణికి ఘన స్వాగతం పలికారు. ప్రజలు జనసేనకు జై పవన్ కళ్యాణ్ జై అంటూ నినాదాలు చేశారు. నీరాజనాలను పలుకి ప్రజల ఆహ్వానించారు. ప్రతి ఒక్కరికి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానికంగా శివ అతని మిత్ర బృందం సుమారు 100 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. వీరికి కూటమి అభ్యర్థి అరణి శ్రీనివాసులు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రోజు రోజుకి జనసేనపై ప్రజాధరణ పెరుగుతుందని, ఇందుకు నిదర్శనం జనసేన పార్టీలో చేరికలే అన్నారు. జీవకోన ప్రాంతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయిపోయిందన్నారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి స్థానికంగా ఉన్న యువత పెద్ద సంఖ్యలో పార్టీకి అండగా నిలుస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, తిరుపతి నగరంలో పెచ్చు మీరిన గంజాయి అమ్మకాలను, భూకబ్జాలపై, టిడిఆర్ బండ్ల బాగోతాలను తప్పకుండా బయటపెట్టి తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారిపై చర్యలు తీసుకుంటూ తగిన శిక్షలు పడేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, రాజమోహన్, రాజేష్ యాదవ్, రాజశేఖర్, ఆ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## 15వ తేదీ నుంచి సముద్రతీరంలో చేపల వేట నిషేధం

### - మత్స్యశాఖ ఆదేశాలు



**వాకాడు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాదేశిక సముద్ర జలాల్లో 2024 సం.. ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు (61 రోజుల పాటు) తూర్పు బంగాళాఖాతం సముద్రంలో మర, మోటారు (యాంత్రిక) పడవల ద్వారా చేపల వేట చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ.ఆర్.టి. సంఖ్య 81, పశు సంవర్ధక శాఖ, డైరీ డెవలప్మెంట్, మత్స్యశాఖ, ద్వారా వేట నిషేధ ఉత్తర్వులు జారీ చేశారు. సముద్ర జలాల్లో చేపల వేట నిషేధం యొక్క ముఖ్య ఉద్దేశ్యము "వివిధ చేప, రొయ్యల జాతులు సంతానోత్పత్తి (గుడ్లు పెట్టబడు) కాలములో తల్లి చేపలు, తల్లి రొయ్యలను సంరక్షించడం, వారి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం, తద్వారా సముద్ర మత్స్య సంపద సుస్థిరత సాధించడం, మత్స్యకారుల జీవనం అభివృద్ధి చేసుకోవడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. మండల మత్స్యకారులందరు ఈ నిషేధ ఉత్తర్వులను అనుసరించి, సముద్ర జలాల్లో మర, మోటారు (యాంత్రిక) పడవల ద్వారా మత్స్యకారులు ఎటువంటి చేపల వేట చేయకుండా మత్స్య అభివృద్ధికి సహకరించగలరు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించి చేపల వేట చేసిన యెడల ఆయా చోట్ల యజమానులు ఆంధ్ర ప్రదేశ్ సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టం ను అనుసరించి శిక్షార్హులు. అట్టి వారి బోట్లను, బోట్లలో వుండే మత్స్యసంపదను స్వాధీన పరచుకోనుటయే కాక, జరిమానా విధిస్తూ డీజిల్ ఆయిల్ రాయితీ, ప్రభుత్వం అందించే అన్ని రకాల రాయితీ సౌకర్యాలను నిలిపుదల చేయబడునని తెలియజేస్తూ ఆదేశాలు జారీచేశారు. ఈ నిషిద్ధ కాలమును కచ్చితముగా అమలు చేయుటకై మత్స్య శాఖ, కోస్ట్ గార్డు, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నావి, రెవిన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేయడమైనది. మత్స్యకారులందరూ సహకరించవలసినదిగా మత్స్యా శాఖ అధికారులు కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



### మహిళలను ఉన్నత స్థాయికి తీసుకురావడం

# తెలుగుదేశం పార్టీకే సాధ్యం

## - బొజ్జల రిషితా రెడ్డి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం, దిగువ కొణతనేరి గ్రామం నందు మహిళల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బొజ్జల బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ మహిళలు తెలుగుదేశం ప్రభుత్వంలో స్వేచ్ఛగా ఉండేవారని, గోపాలన్న మహిళలను శ్రీకాళహస్తిలో ఉన్నత స్థానం కల్పించరని గుర్తుచేశారు. మహిళలకు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, చదువుకునే ప్రతి పిల్లలకు 15000 రూపాయలు సంవత్సరానికి ఇస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికలలో గోపాలన్న ఆశయ సాధన కోసం యస్ సి ల స్వేచ్ఛ కోసం టీడీపీ –జనసేన –బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అయిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు,రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, క్లస్టర్ ఇంచార్జి మునిరాజా నాయుడు,సర్పంచ్ బాలాజీ నాయుడు ,లెక్కల మురళి,రమాదేవి, మునిరత్నం,మాజీ ఎంపీపీ పోలమ్మ,మల్లీశ్వరి, బత్తెమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శీతల పానియాలను బహిష్కరించాలి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** దేశ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్న శీతల పానీయాలను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా ఎవరికి వారే హానికరమైన కూల్ డ్రింక్స్ బహిష్కరించాలని న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరాది హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రజలకు శీతల పానియాల రూపంలో పెనుముప్పు పొంచి ఉందన్నారు. వీటిని బహిష్కరించకపోతే దేశ ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో ఉన్నట్టేనని చెప్పారు. కూల్ డ్రింక్స్ లో ఎన్నో హానికర రసాయనాలు ఉన్నాయన్నారు. పురుగుల మందుల తయారీలో వాడే రసాయనాలతో కూల్ డ్రింక్స్ తయారు చేస్తున్నారని చెప్పారు. వాటిని తాగితే ప్రజల ఆరోగ్యం పాడవుతుందని చెప్పారు. గ్రామ గ్రామంలో తాగునీరు లేకున్నా శీతల పానీయాలు మాత్రం పుష్కలంగా దొరుకుతున్నాయని చెప్పారు. వాటిని సేవించడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించి మరి అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నామని, వాపోయారు. కూల్ డ్రింక్స్ కన్నా ప్రకృతి సిద్ధ పానియాలు ఎంతో మేలు అన్నారు. ప్రతి ఒక్కరు కూల్ డ్రింక్స్ కు బదులు సహజ పానీయాలు సేవించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. శీతల పానీయాలు సేవించి అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకోవద్దని చెప్పారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం ఫ్రూట్ జ్యూస్‌లు, కొబ్బరి నీళ్లు, చెరుకు, నిమ్మ రసాలను సేవించాలని సూచించారు. ఆరోగ్యానికి హానికరమైన శీతల పానీయాలను వెంటనే మానేయాలి.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

## - ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లోని ఏర్పేడు మండలం బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గాండ్ల శివకుమార్, రాజులకండ్రిగ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువత వారి అనుచరులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో గాండ్ల శివ కుమార్, గిరిధర్ రాజు,శశి, సాయికుమార్,తులసిరాం, జ్ఞాన ప్రకాష్ ,అజయ్ కుమార్, రాఖి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగనన్న సంక్షేమ పథకాలకు అలాగే శ్రీకాళహస్తిలో మధన్న చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షుడు గున్నేరి కిషోర్ రెడ్డి, మండల కన్వీనర్ కూనాటి రమణయ్య యాదవ్, సర్పంచ్ సంఘం అధ్యక్షులు శివయ్య, సర్పంచ్ చెంగల్ రాజు, నాగార్జున రెడ్డి,బత్తి శెట్టి, రాజేంద్ర, జనార్దన్ రాజు, మణిరాజు, సుబ్బరాజు, మురగయ్య, నరేష్, గంగయ్య యాదవ్, మధు యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


వైసీపీలో చేరుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

# ఆంగ్లభాషపై పట్టు సాధించేందుకు టోఫెల్ పరీక్ష

**సోమల,మేజర్ న్యూస్:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని మూడు నాలుగు ఐదు తరగతులకు చదువుతున్న విద్యార్థులకు ఆంగ్ల భాష పై నైపుణ్యం పెరిగేందుకు పట్టు సాధించేందుకు టొఫెల్ పరీక్షను ప్రభుత్వం నిర్వహిస్తూ ఉందని ఎంఈఓ శివరత్నమ్మ అన్నారు. బుధవారం మండలంలోని 14 ప్రాథమిక పాఠశాలలో టొఫెల్ పరీక్షను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించగా ఎంఈఓ తనిఖీ నిర్వహించారు.. ప్రభుత్వం అందించిన స్మార్ట్ టీవీల ద్వారా విద్యార్థులకు పరీక్ష విధి విధానాలను ఎలా రాయాలి అన్న విషయాలను చూపించి తదనంతరం విద్యార్థుల చేత పరీక్ష రాయించారు.


సోమల లోని మండల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పరీక్షను ఎంఈఓ తనిఖీ నిర్వహించారు.

# సీట్ల కేటాయింపులో మహిళలకు తీవ్ర అన్యాయం

## - సీటు ఇస్తే రాహుల్ గాంధీని గెలిపిస్తా
## - రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జంగాలపల్లి అన్నపూర్ణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మేలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ ప్రకారం రాష్ట్రంలో సీట్లు కేటాయించకపోవడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జంగాలపల్లి అన్నపూర్ణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉత్తరప్రదేశ్లో ప్రియాంక గాంధీ మహిళలకు 40% రిజర్వేషన్ కల్పించి కొత్తవరబడి సృష్టించారు అన్నారు. అయితే ఆ రిజర్వేషన్ బిల్లు ఏమైందని ప్రశ్నించారు. తాను గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశానని తెలియజేశారు. తెలంగాణలో నక్సలైట్‌గా పనిచేసే లొంగిపోయిన సీతక్కను రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిపించి మంత్రిని చేసి గౌరవించారన్నారు. మరి ఆంధ్రప్రదేశ్ మహిళల పట్ల ఎందుకు తీవ్ర వివక్షత చూపుతున్నారని ప్రశ్నించారు. 33% సమానమైన నారి శక్తి అనే బిల్లు లోక్సభ రాజ్యసభలో కూడా ఆమోదం పొందిందని, దాన్ని అమలు చేయడంలో వివక్షత చూపడం విడ్డూరమన్నారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన తనకు శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీటు ఇప్పించి గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. తనకు అవకాశం కల్పిస్తే రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త పాల్గొన్నారు.



# చంద్రబాబు పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు

## కూటమి టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం



పుత్తూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజల జీవితాలలో వెలుగులు వస్తాయని సత్యవేడు నియోజవర్గ కూటమి ఉమ్మడి టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం నారాయణవరం మండలంలోని సింగిల్ వి ండో చైర్మన్ ఊరప్ప, తిరువట్యం ఉపసర్పంచ్ రజిని, దిగువ కనకంపాలెం వైయస్సార్ కా ంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు వైకాపా పార్టీని విడి టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం, జడ్పిటిసి సుమన్ కుమార్ సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. వీరితో పాటు వైకాపా పార్టీ నుండి తిరువట్యం, ఎరుకంబట్టు, కీలగరం గ్రామానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో టిడిపి పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా కోనేటి ఆది మూలం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 20 లక్షలు ఉద్యోగాలు కల్పిం చడం జరుగుతుందని, వాలంటీర్లకు 10 వేల రూ పాయల గౌరవ వేతనం, పెన్షన్ 4 వేల రూపా యలు సూపర్ సెక్స్ పథకాలతో చంద్రబాబు నా యుడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితా లలో వెలుగు నింపుతారనిఅన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది అని,స్థానికుడిగా సత్యవేడు నియోజకవర్గం లో అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యం అన్నారు. నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎన్ భాస్కరన్, మాజీ ఎంపీపీ గోవిందస్వామి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ ఆశయాలకు మహిళలు మద్దతు ఇవ్వాలి

## తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...మహిళల ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ కు మహిళలు మద్దతుగా నిలబడి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని తెలుగుదేశం, బిజేపీ జనసేన బలపరుస్తున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు బలపరిచేందుకు రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం బిజేపీ జనసేన పార్టీ మహిళల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపి అభ్యర్థి వరప్రసాద్ సతీమణి లక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సతీమణి సత్యవతి పాల్గొన్నారు. మహిళల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆరణి శ్రీనివాసులు హాజరైయ్యారు. మహిళలు శుభసూచకానికి చిహ్నాం అని శ్రీనివాసులు అన్నారు. పొత్తుల్లో భాగంగా తిరుపతి సీటు జనసేనకు కేటాయించడంతో సైకిల్ స్థానంలో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం మహిళలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

## ఎంపీపీ ఈశ్వరయ్య



సోమల,మేజర్ న్యూస్: అభివృద్ధి సంక్షేమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని ఎంపీపీ ఈశ్వ రయ్య అన్నారు.బుధవారం మండ ల ంలోని కం దూరు మేజర్ పంచా యతీ కేంద్రం సమీపంలోని బాలప్ప గారిపల్లెలో పుంగ నూరు నియోజ కవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అందజేసిన సంక్షేమ పథకాలు,గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు.మళ్లీ జగన్మోహన్ రెడ్డి ఆదరిస్తే మరింత సం క్షేమ పథకాలు,అభివృద్ధి చేస్తారని తెలిపారు.మే 13 న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అధిక మెజారిటీతో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపి ంచాలని కోరుతూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాషా మసూద్, వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ కార్యదర్శి కిరణ్ కుమార్,సచివాలయ కన్వీనర్లు పగడాల శివ,అక్తరున్నిసా,నాగేంద్ర రెడ్డి, సీనియర్ నేతలు చంద్రశేఖర్ నాయుడు,రామనారాయణ,రాజారెడ్డి,గాలీ సురేష్,మెకానిక్ బాషా,సీపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

